# వసంతాలకేళీ!



తిర్యాణి మండల కేంద్రంలోని కొమురంభీమ్ చౌరస్తాలో గడ్డమీద యూత్, పెద్దల సంబరాలు



వేడుకల్లో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



## ఎమ్మెల్యే నివాసంలో..

**ప్రజానావ, కాగజ్ నగర్ :** పట్టణంలోని తన నివాసంలో ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మున్సిపల్ కార్మికులకు రంగులద్ది హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి హోలీ ఆడారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ నవ వసంతాల హరివిల్లు హోలీ పండుగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు తేవాలని ఆకాంక్షించారు.



దహెగాం మండలం పెసరికుంట గ్రామంలో హోలీ సంబురాలు జరుపుకుంటున్న యువకులు



హోలీ సంబరాల్లో బోథ్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు రాథోడ్ బాపూరావు



## నర్సాపూర్(జీ)లో

నర్సాపూర్ మండల కేంద్రంలోని ఘనంగా హోలీ పండుగ జరుపుకున్నారు. మండల కేంద్రంలోని మల్లికార్జున స్వామి కాలనీలో అందరూ కలిసి పరస్పర రంగులు చల్లుకున్నారు. కేరింతలతో ఆడుతూ పాడుతూ నృత్యం చేస్తూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.





సిర్పూర్ (టీ) మండలంలో కులమత భేదం లేకుండా హోలీ జరుపుకున్నారు. ఒకరికి ఒకరు రంగులు పూసుకున్నారు.

## ఎమ్మెల్సీ నివాసంలో..

**ప్రజానావ, కాగజ్ నగర్:** పట్టణంలోని ఎమ్మెల్సీ దండే విఠల్ నివాసంలో శుక్రవారం హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మెల్సీకి పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు రంగులద్ది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఈ హోలీ పండుగ రంగుల కలయికలా అందరి జీవితాల్లో సుఖసంతోషాలు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం రంగులు పూసుకొని సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.







ప్రజానావ, బెజ్జూర్ : మండలంలోని అన్ని గ్రామాల్లో పండుగ ఘనంగా నిర్వహించారు. ఎస్సై కొట్టే ప్రవీణ్ కు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.



